ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:19.08.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వ రంగ బ్యాంకుల పనితీరును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు న్యూ ఢిల్లీలో సమీక్ష నిర్వహించారు.
2. కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ఈరోజు నాలుగవ రోజు కూడా ఆర్మీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ ను విచారించింది
3. సమాజానికి నిస్వార్ధ సేవలందిస్తున్న వైద్యులకు రక్షణ కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ అన్నారు.
4. మైసూర్ అర్బన్ డెవలెప్మెంట్ అధారిటీ ముడా భూ కేటాయింపుల కుంభకోణంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి, జెడిఎస్ కూటమి నిరసన చేపట్టింది.

నిర్మలా సీతారామన్

ప్రభుత్వ రంగ బ్యాంకుల పనితీరుపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు న్యూ ఢిల్లీలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆర్థిక సేవల కార్యదర్శి

డాక్టర్ వివేక్ జోషి ప్రభుత్వ రంగ బ్యాంకుల మేనేజింగ్ డెరెక్టర్ లు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. బ్యాంకుల కీలక సూచీలైన డిపాజిట్ల వృద్ధి, క్రెడిట్ టు డిపాజిట్ రెష్యో, ఆస్తుల నాణ్యత లపై ఈ సమావేశంలో నిర్మలా సీతారామన్ ప్రధానంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలైన పిఎం ఆవాస్ యోజన, పిఎం సూర్యఘర్, పిఎం విశ్వకర్మ పథకాలపై బ్యాంకుల పనితీరును ఆర్థిక మంత్రి అంచనా వేసారు. మూడవ సారి కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక నిర్మలా సీతారామన్ నిర్వహిస్తున్న తొలి బ్యాంకుల పనితీరు సమీక్ష ఇది. గ్రామీణ బ్యాంకుల పనితీరుపై కూడా నిర్మలా సీతారామన్ సమీక్ష నిర్వహించారు.

ఎన్ ఎస్ డి

సిబిఐ

కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ఈరోజు నాలుగవ రోజు కూడా ఆర్జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ ను విచారించింది.ఈ సంఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దానికి గాను రాష్ట్ర పోలీసులు, సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ నుంచి నోటీసులు అందుకున్న వారికి న్యాయ సహాయాన్ని అందిస్తానని ప్రతిపక్ష నాయకుడు సువెందు అధికారి తెలిపారు. భారతీయ నాగరికత సురక్ష సంహిత బి.ఎన్.ఎస్ ఎస్ సెక్షన్ 168 కింద పశ్చిమ బెంగాల్ తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లోని వారికి నోటీసులు అందుతున్నాయని సువేందు అధికారి సామాజిక మాధ్యమం లో ఆరోపించారు. మరో పక్క ఈ కేసుకు సంభందించి ఎక్స్ వేదికపై పోస్ట్ చేసినందుకు గాను పోలీసులు ఇచ్చిన నోటీసులు సవాల్ చేస్తూ తృణమూల్

కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ కలకత్తా హైకోర్టులో అప్పీల్ చేశారు.

ఎన్ ఎస్ డి

డాక్టర్స్ ప్రొటెస్ట్

కోల్కతాలో వైద్యురాలి అత్యాచారం హత్య కేసు కు నిరసనగా దేశ రాజధాని ఢిల్లీలో రెసిడెంట్ డాక్టర్లు, వైద్య విద్యార్థులు తమ నిరసనలను కొనసాగిస్తున్నారు. ఎయిమ్స్, సర్దార్ జంగ్ హాస్పిటల్, మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజ్ , నార్తర్న్ రైల్వే సెంట్రల్ హాస్పిటల్ తదితర సంస్థల వైద్య విద్యార్థులు న్యూఢిల్లీలోని నిర్మాణ భవన్ వద్ద నిరసన తెలియజేసారు. .ఈ కేసులో బాధితురాలికి న్యాయం జరగాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వైద్య కళాశాల్లో, ఆస్పత్రుల్లో ఆరోగ్య రంగ కార్యకర్తల రక్షణకు ప్రత్యేక భద్రత చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎన్ ఎస్ డి

ఐఎన్ బి

సమాజానికి నిస్వార్థ సేవలందిస్తున్న వైద్యులకు రక్షణ కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అని కేంద్ర సమాచార ప్రసారాల శాఖ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ అన్నారు. కోల్కతా లో జరిగిన సంఘటనను మంత్రి ప్రస్తావిస్తూ ఈరోజు చెన్నైలోని ఆకాశవాణి కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా వైద్యుల భద్రతపై ప్రశ్న తలెత్తినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అన్నారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ విభాగాలన్నింటికీ కేంద్ర ప్రభుత్వ

పథకాల గురించి ప్రజలకు తెలియజేసే బాధ్యత ఉందని కేంద్ర మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ అన్నారు. సంక్షేమ పథకాల సమాచారం అందించడంలో ఆయా విభాగాలు చురుకుగా వ్యవహరించాలన్నారు. అంతుకుముందు మంత్రి చెన్నైలోని ఐఎన్ బి విభాగాల కార్యకలాపాలను సమీక్షించారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తెలంగాణ, పుదుచ్చేరి తదితర రాష్ట్రాలకు చెందిన పిఐబి, సిబిసి, సెన్సార్ బోర్డు, ప్రచురణ విభాగం ఆకాశవాణి, దూరదర్శన్ ల ప్రాంతీయ విభాగాది పతులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

ఎన్ ఎస్ డి

జమ్ము కశ్మీర్

జమ్ము కాశ్మీర్ లో  ఇటీవల జరిగిన ఎన్కౌంటర్ దృష్ట్యా బటోటే దోడ - రాంభన్ ఉదంపూర్ జిల్లాలో  ఎగువ ప్రాంతాలైన బటొటే దోడ  కిష్టవర్  జాతీయ రహదారి ఎన్ హెచ్ 244,  జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 ల పై భద్రతను కట్టుదిట్టం చేశారు. సంఘవిద్రోహశక్తులను గుర్తించేందుకు కృత్రిమ మేధస్సు ఆధారిత ముఖ ధ్రువీకరణ వ్యవస్థలు, డ్రోన్లు, సిసిటీవీలు వినియోగిస్తున్నారు. ఇటీవల పట్నీ  టాప్ లో జరిగిన ఎన్కౌంటర్  దృష్ట్యా  ఈ ప్రాంతంలో భద్రతను పెంచారు. అవాంఛనీయ సంఘటనలు  జరగకుండా జాతీయ రహదారులపై, లింక్ రహదారులపై రాండమ్  చెక్ పాయింట్స్ ను ఏర్పాటు చేసి అనుమానితులను తనిఖీ చేస్తున్నారు. ముఖ్యమైన పట్టణాల ప్రవేశ,నిష్క్రమణ మార్గాల వద్ద పోలీస్ సిబ్బందితో భద్రతను  పటిష్టం చేశారు. ఈ ప్రాంతాలలో రాత్రులలో కూడా

గస్తీని ముమ్మరం చేశారు. మారుమూల గ్రామాల్లో కూడా గ్రామ రక్షక దళం-విలేజ్ డిఫెన్స్ గార్డ్స్ గస్తీ నిర్వహిస్తున్నారు. ఎన్ ఎస్ డి

సింఘ్వీ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ తెలంగాణ నుంచి రాజ్యసభకు నామినేషన్ వేసారు. ఆయన వెంట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్ చార్జి దీపా దాస్ మున్షీ ఆయన వెంట ఉన్నారు. అభిషేక్ మను తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి సమర్పించారు. తెలంగాణ నుంచి రాజ్యసభకు పోటీ చేసేందుకు సింఘ్వీ అభ్యర్థిత్వాన్ని తెలంగాణ సిఎల్పీ నిన్న ఆమోదించిన సంగతి తెలిసిందే.

మిడ్ డే

త్రిపుర గవర్నర్

మహిళల భద్రతపై త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి నల్లు ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు స్వేచ్ఛా జీవితం గడిపేలా వారిని రక్షించాలని కోరారు అగర్తలా రాజ్ భవన్ లో జరిగిన సైనికుల రాఖీ ఉత్సవాన్ని ఉద్దేశించి ఇంద్రసేనా రెడ్డి మాట్లాడారు .మహిళలపై దాడులు, వేధింపులు వివక్ష ఈ మధ్యకాలంలో సర్వసాధారణమైపోయాయని ఆయన అసంతృప్తిని వ్యక్తం చేసారు. మహిళలపై దాడులు జరగడం సమాజం పై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని అన్నారు. రక్షాబంధన్ పండుగ సందర్భంగా సోదర సోదరీమణుల సాధికారతకు, సోదరులు బాధ్యత వహించాలని అన్నారు.

ఎన్ ఎస్ డి

పీయూష్ గోయల్

కోల్కతాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం హత్యా ఘటన దురదృష్టకరమని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. దేశంలోని మహిళలు, కూతుళ్లకు మద్దతుగా నిలబడతానని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదన్నారు. పౌరసత్వ సవరణ చట్టం కింద పౌరసత్వం పొందిన మహిళలు ఈరోజు న్యూఢిల్లీలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కు రాఖీ కట్టి రక్షాబంధన్ పండగను జరుపుకున్నారు.

ఎన్ ఎస్ డి

మైసూర్

మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటి -ముడా - భూ కేటాయింపుల కుంభకోణంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ,జేడిఎస్ కూటమి ఈరోజు బెంగుళూరులో నిరసన చేపట్టింది .విధాన సభ - వికాస్ సౌధ ల మధ్యగల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద శాసనసభ లో ప్రతిపక్ష నేత ఆర్ అశోక్ ,విధాన పరిషత్ లో ప్రతిపక్ష నేత చలవాడ నారాయణస్వామి లతో సహా రెండు పార్టీలకు చెందిన నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను విచారించాలన్న గవర్నర్ నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కూడా రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నిరసనలను చేపట్టింది. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిరసనకు

దిగాయి .అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా కేంద్రా ల్లో కూడా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలను నిర్వహించింది. భూ కేటాయింపుల కుంభకోణం సంబంధించి తనను ప్రశ్నించడానికి గవర్నర్ న అనుమతించాడాన్ని సవాలు చేస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హైకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ నిర్ణయాన్ని తక్షణ మే రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో సిద్ధరామయ్య రిట్ పిటిషన్ దాఖలు చేశారు.

ఎస్ ఎస్ డి

మహారాష్ట్ర ప్రమాదం

మహారాష్ట్రలోని రాయగడ జిల్లా మహాడు తాలూకా లోని సావిత్రి నదిలో ప్రమాద వశాత్తు మునిగిపోయి ముగ్గురు యాత్రీకులు ప్రాణలు కోల్పోయారు. సహాయ రక్షక బృందాలు మరో నలుగురు యాత్రికులని కాపాడారు .అందులో ముగ్గురు పిల్లలు, ఒక మహిళ ఉన్నారు ఇద్దరు సోదరులతో సహా మరణించిన ముగ్గురు మృతదేహాలను వెలికి తీశారు ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మరో మిత్రుని తో కలిసి మహాడ్ లో విహారయాత్రకు వెళ్లిన సందర్భంగా ఈ దుర్ఘటన జరిగింది.

ఎస్ ఎస్ డి

అపాయింటెడ్

ఆంధ్రప్రదేశ్ క్యాడర్ కి చెందిన 1982 ఐఎఎస్ బ్యాచ్ కి చెందిన డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ తెలంగాణ లోని హైదరాబాద్ ADMINISTRATIVE STAFF COLLEGE కి నూతన డైరెక్టర్ జనరల్ గా బాద్యతలు చేపట్టారు. ప్రభుత్వ ఉన్నతాధికారిగా డాక్టర్ రమేష్ కి 34 సంవత్సరాల అనుభవం ఉంది. ఆయన అనేక సీనియర్ పదవులను నిర్వహించారు. డాక్టర్ రమేష్ కుమార్ జాయింట్ ఎగ్సిక్యూటివ్ ఆఫీసర్, తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి తదితర బాధ్యతలు నిర్వహించారు. రిటైర్మెమెంట్ తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ గా బాద్యతలు నిర్వర్తించారు.

హెవీ రెయిన్స్

తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. నిజామాబాద్ జిల్లా భీంగల్ లో అత్యధికంగా 10.3 శాతం వర్షపాతం నమోదైంది. జగిత్యాల, యాదాద్రి భువనగిరి, నిర్మల్, మేడ్చల్ మల్కాజ్ గిరి తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసాయి. హైదరాబాద్ లో షేక్ పేట్, ఖైరతాబాద్ మొదలైన అనేక ప్రాంతాల్లో కొన్ని గంటల్లోనే ఐదు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఒక టెర్మినల్ లోకి వర్షపు నీరు చేరింది.

ఎమ్ఎస్ఎల్

## PM-WORLD SANSKRIT DAY

Prime Minister Narendra Modi today greeted citizens on the occasion of World Sanskrit Day. In a social media post, he congratulated everyone who are passionate about the language and are trying to promote it.

**EVE SITHARAMAN - REVIEW MEET**

Union Finance Minister Nirmala Sitharaman today reviewed the performance of Public Sector Banks at a meeting in New Delhi. It was attended by Secretary, Department of Financial Services Dr. Vivek Joshi, Managing Directors and Chief Executive Officer of Public Sector Banks and other senior officials. During the meeting, Ms Sitharaman reviewed deposit growth, the credit-to-deposit ratio, and asset quality, which are vital indicators of the banks' health. The Finance Minister also evaluated the performance of Public Sector Banks under government initiatives such as PM Awas Yojana, PM Surya Ghar and PM Vishwakarma schemes. This is Ms Sitharaman's first review meeting of banks after assuming charge as Finance Minister in the Modi government's third term.

Later in the day, Finance Minister will also review the performance of Regional Rural Banks.

**NURSE'S PROTEST WEST BENGAL**

Nurses of College of Medicine and Sagore Dutta Medical College and Hospital in Kolkata today participated in a protest rally demanding justice for the victim of the R G Kar Medical College incident. They staged the protest inside the hospital premises. Junior doctors who have been protesting the incident also joined them.

**MOS - I&B - REVIEW**

Union Minister of State for Information and Broadcasting Dr.L.Murugan has said that the State Governments have a responsibility in protecting the doctors who are serving the society selflessly. Referring to the Kolkata incident,in an interaction with the media at Akashwani Chennai today, the Minister said that State Governments are bound to act in a responsible manner when it comes to the security of doctors as per the guidelines given by the Union Government.

The Minister said that in 2047 India will become a super power and the Government is focussing its activities towards the direction. The Minister accused the DMK led State Government of taking the claim of the Central Government programmes as their own. He said that 8000 Crore rupees was allocated by the Centre but the DMK is creating a false image and accusing the Centre of not releasing funds.

Referring to yesterday's event of commemorative coins, he said that Defence Minister Rajnath Singh had participated in this event on behalf of the Central Government and it was not a political one. He also said that insurance and the PM Suraksha Scheme for life insurance were given to journalists.

The Minister is reviewing all the activities of the media units. He said that all the media units have the responsibility of making the people aware of the schemes of the Union Government. Mr.Murugan asked the departments to be proactive in sharing information about

the welfare schemes. Regional heads of the Press Information Bureau, Central Bureau of Communication, Central Board of Film Certification, Publication Division, Akashvani and Doordarshan from Tamilnadu, Andhra, Karnataka, Kerala, Telangana and Puducherry participated in the review meeting.